484) మలహరి

ప॥ మగడు విడిచినా మామ విడువనియట్టు। నెగడిన నేమిసేయు నేనే రోయగాని॥

చ॥ నరకము నను రోసి నరలోకాన విడిచె। నిరయముతోన రోసి నేనే విడువగాని।
పరగి యోనులు రోసి బట్టబాయిట వేసె। సొరిది యోనుల రోసి చొరక నే మానగాని॥

చ॥ పాపము రోసి నన్ను ప్రపంచాన విడిచె। పాపము సేయక రోసి పట్టకుండగాని నేను।
యేపున దేహము రోసి యింద్రలోకాన విడిచె। కైపుసేసి రోయక నే గాయము మోచితిగాని॥

చ॥ మాయలెల్ల నన్ను రోసి మనసులోన విడిచె। మాయల నేవిడువక మగుడ దగిలేగాని।
నాయాల నేమి విడిచినాను శ్రీవేంకటేశ। పాయక నన్నేలితి నీభాగ్యము విడువగాని॥